


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 13 ఏప్రిల్ 2026 పేజీలు : 8


# సింగరేణి హైస్కూల్ సీబీఎస్ఈలో ప్రవేశాల ప్రకటన విడుదల

### గడువు పెంచాలని కోరుతున్న తల్లిదండ్రులు




# సేవా తత్పరుడు ఈ తుకారాముడు



- పేదలంటే ఆయనకు పంచ ప్రాణం
- రోగులంటే అక్కున చేర్చుకునే తత్వం
- ఆయన సంపాదనలో సగం పే దలకే పంపిణీ
- ఆపదలో ఆదుకునే తత్వం
- పేదవాడే అయినా యువతకు ఆదర్శం

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)**

17వ శతాబ్దపు మహారాష్ట్రకు చెందిన గొప్ప విఠలేశ్వరుని భ క్తుడు సంత్ తుకారాం మహారాజ్ (1608-1650) మహారా ష్ట్ర లోని దేహు గ్రామం లో జన్మించిన ఆయన అభంగులు (భక్తి గీతాలు) పాడటం కీ ర్తనలు చేయడం లో ప్రసిద్ధి చెందారు. అయితే నేడు ఈ 21 వి శతాబ్దం లో పేద ప్రజల ఆత్మీయుడు, సేవాతత్పరు డు బోయ తుకారం తనదైన రీతిలో ఆప్తులకు, ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ వారికి ధైర్యం నూరి - మిగతా3లో









# పుష్కర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి



గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. అండ్ ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్ అన్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డులు నిర్వహించకపోతే ఆందోళనలు



సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డులు తక్షణం నిర్వహించకపోతే సంస్థ వ్యాప్తంగా ఆందోళ నలు చేపడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. చాలా కాలం తర్వాత మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం (టిఆర్ ఎస్ భవన్)లో కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్!

ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలి.. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య

**చందూర్ :** రైతులు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని జెనోమిక్స్ సీడ్స్ సంస్థ టీఎస్ఎం సీహెచ్ నాగయ్య అన్నారు. జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చందూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో జెనోమిక్స్ సీడ్స్ సంస్థ ప్రతినిధులు రైతు కట్కూరి నరసింహ వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, టీఎస్ఎం సీహెచ్ నాగయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు కొత్త వంగడాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. నాణ్యతతో కూడిన ఎక్కువ దిగుబడి ఇచ్చే రకాలను రైతులు పండిస్తే లాభసాటీగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతు వేసిన కొత్త రకం వరి పంటను పరిశీలించి రైతు అధిక దిగుబడి సాధించిన రైతులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతన్న ట్రేడర్స్ డీలర్ దొమ్మాటి స్వామి, సంస్థ ప్రతినిధి నకిరేకంటి సైదులు గౌడ్, రైతులు మారగొని పాపయ్య, వరికుప్పల యాదగిరి, చొల్లేటి దశరథ, ఒట్టి కోటి శ్రీనివాస్, కటుకూరి సత్తయ్య, కారింగు నరసింహ, వరికుప్పల ముత్తయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపల్ల నరసింహ, దేవసారి యాదయ్య, ఒర్సు వెంకన్న, కట్కూరి కృష్ణయ్య, కట్కూరి నరసింహ, వరికుప్పల వీరయ్య, రేవల్లి మహేష్, కారింగు రాజు, వరికుప్పల వెంకన్న, జక్కలి సిద్దు, నౌసు రాజు తదితరులు పాల్గొన్నారు

## పంట మార్పిడి చేయమంటాడు.. చేస్తే వాటిని కొనడు.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుననదని.. పంట కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. పంట కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్లను ప్రారంభించలేదని.. వెంటనే కొనుగోలు సెంటర్లను ప్రారంభించి, మద్దతు ధర ఇవ్వాలని

## యువ న్యాయవాది వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ సివిల్ కోర్టు యువ న్యాయవాది బాశెట్టి శివ వివాహానికి ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మస్కాపూర్ లో గల సీఎం రావు ఫంక్షన్ హాల్ లో హాజరై నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజుర సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం షబ్బీర్పాషా బక్క శెట్టి కిషోర్ తుమ్ చరణ్ మణి కిరణ్ తో పాటు తాజా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సేవా తత్పరుడు ఈ తుకారా ముడు

-మొదటిపేజీ తరువాయి



పోస్తూ త నకు తోచిన సహాయ సహ కా రాలు అందిస్తున్నారు. ఆ తు కారాం చూపించిన బాట ను ఎంచుకొని సేవా కార్యక్రమా లు అందిస్తున్నారు. సిరికొండ మండలంలోని రాంపూర్ గూ డ గ్రామానికి చెందిన బోయర్ తుకారాం ఒక సామాన్య పేద కుటుంబంలో జన్మించి తన దై న శైలిలో పేదలకు సేవలు అం దిస్తున్నారు. ఎలాంటి ఆర్థిక ఆ ధారాలు లేనప్పటికీ ఇతరుల వద్ద పాలేరుగా పని చేస్తూనే ఆయన కు వచ్చిన అంతో ఇం తో జీత భత్యం నుంచి సగం పేదలకు వెచ్చిస్తూ తన సేవ లు అందిస్తున్నారు. తుకారాం తల్లి లలిత, తండ్రి హరిదాసు లకు చిన్న కుమారుడు. ఇద్ద రు కుమారులలో ఈ బోయర్ తుకారాం చిన్నవాడు. తుకా రాం తల్లి దండ్రులు వ్యవసా య కూలీ పనులు చేస్తూ వీరి ని పెంచి పెద్ద చేశారు. 32 సం వత్సరాల వయస్సు గల ఈ బోయర్ తుకారాం కేవలం 8 వ తరగతి వరకు మాత్రమే చ దువుకున్నాడు. తుకారాం కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అ యినప్పటికీ ఆయన చేసేది చి న్న ఉద్యోగం అయినప్పటికీ తనకు వచ్చిన జీతంలో సగం పేదలకు వెచ్చిస్తూ తృప్తి చెం దుతున్నాడు. బోయర్ తుకా రాం అందిస్తున్న సేవలను ప లువురు ప్రశం సిస్తున్నారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి ప్రజాసేవ లో నిమగ్న మైన బోయర్ తుకారాం నేటి యువతకు ఆదర్శంగా నిలు స్తున్నారు. బోయర్ తుకారాం ను సేవా మార్గంలో ఆదర్శం గా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు. నేటి యువతకు బోయర్ తుకారం ఆదర్శంగా నిలుస్తున్నారు. పే దవాడికి ఏదైనా కష్టం వచ్చిం దంటే తెలిసిన వెంటనే అక్క డికి వాలిపోయి తనకు తోచి నంత సహాయంచేస్తూ ఉంటా డు. ఆర్థిక సహాయంతో పాటు వైద్య సేవలో సూచనలు సల హాలు తన దైన రీతిలో ఇస్తూ ముందుండి రోగికి, ఆపదలో ఉన్న వ్యక్తికి ధైర్యాన్ని నింపు తాడు. నేనున్నాను అంటూ అభయ హస్తము అందిస్తాడు. కూడు లేని వారికి ఆహార ప దార్థాలు అంద జేస్తాడు. వైద్య సేవలు నిమిత్తం తనకు లభిం చే జీతం నుంచి సగం రోగుల కు వెచ్చిస్తూ తృప్తి చెందుతా డు. ఏమాత్రం ఆశించకుండా నిస్వార్థంగా తన సేవలను విస్తృతం చేస్తున్నాడు.

## లింగట్ల గ్రామస్తుల ఐకమత్యం.. పెళ్లి కూతురు నాగమణికి భరోసా



**నేరడిగొండ, ఏప్రిల్ 12: (ప్రజాజ్యోతి ):** మండలంలోని లింగట్ల గోండుగూడ గ్రామస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన పెందూర్ నాగమణి వివాహానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో గ్రామ పెద్దలు, యువకులు అంతా కలిసికట్టుగా అండగా నిలిచారు.ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెళ్లి కూతురు నాగమణికి రూ. 41,000 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పెందూర్ అశేరావు, పూజారి మాడవి ఆనంద్ రావుతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ ఇలాగే ఐకమత్యంతో ముందుకు వచ్చి, ఆడపిల్లల పెళ్లిళ్లకు తోడ్పాటు అందించాలని, తద్వారా ఆదివాసీ గ్రామాల్లో పేదరికం కారణంగా ఏ శుభకార్యమూ ఆగకూడదని వారు ఆకాంక్షించారు. లింగట్ల గ్రామస్తులు చూపిన ఈ చొరవను మండల ప్రజలు కొనియాడుతున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ ప్రతిష్టాపన పాల్గొన్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలం భరంపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీ ర్వచనాలు అందజేశారు. అనంతరం జరిగిన హనుమాన్ విగ్రహ ప్రతిష్టపనలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బర్కం మల్లేష్, లింగారెడ్డి, గ్రామ ప్రజలు తది తరులు ఉన్నారు. ఈ సంద ర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లా డుతూ దైనందిన జీవితంలో ఆ ధ్యాత్మికతతోనే ప్రశాంత మైన జీవనం సాధ్య మ వు తుందన్నారు. తమ స్వంత ఖర్చుతో ఇంత భారీ విగ్రహాన్ని నిర్మించిన విగ్రహ దాతలు గోక లక్ష్మీబాయి- సుభాష్ రెడ్డిని గోక రవళి- రఘుకుల్ రెడ్డి ని, శ్రీమాన్ రెడ్డి లను అభినం దించారు.

# సింగరేణి హైస్కూల్ సీబీఎస్ఈ లో ప్రవేశాల ప్రకటన విడుదల

## గడువు పెంచాలని కోరుతున్న తల్లిదండ్రులు




**మంచిర్యాల,12, ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** గోదావరిఖని 8వ ఇన్క్లైన్ కాలనీలోని సింగరేణి కాలరీస్ హైస్కూల్ (సెక్టర్--సీబీఎస్ ఇ )లో 2026--27 విద్యా సంవత్సరానికి నర్సరీ నుంచి తరగతి వరకు ప్రవేశాల కోసం పాఠశాల యాజమాన్యం ప్రకటన విడుదల చేసింది. సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుండటంతో ప్రతి సంవత్సరం ప్రవేశాలకు మంచి స్పందన లభిస్తోంది.ఈ ఏడాది కూడా ఖాళీ సీట్లకు దరఖాస్తులను ఆహ్వానించారు. తరగతుల వారీగా చూస్తే, నర్సరీలో 80 సీట్లు ఖాళీగా ఉండగా, ఎల్కేజీలో 3, యూకేజీలో 8, మొదటి తరగతిలో 5, రెండో తరగతిలో 37, నాలుగో తరగతిలో 3, తొమ్మిదో తరగతిలో 6 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం పాఠశాల సామర్థ్యం 1040 కాగా, ప్రస్తుతం 901 మంది విద్యార్థులు చదువు తున్నారు. మొత్తం 142 సీట్లు ఖాళీగా ఉన్నట్లు యాజమాన్యం వివరించింది.దరఖాస్తుల స్వీకరణకు చివరి ఈనెల 15 (ఏప్రిల్ 15, 2026) గా నిర్ణయించగా, ప్రవేశ పరీక్షను ఈనెల 18 (ఏప్రిల్ 18, 2026 ) న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాదా ఈ విషయంలో తల్లిదండ్రుల ఆందోళన మరోలా ఉన్నది. ప్రవేశ పరీక్ష తేదీపై తల్లిదండ్రులు, విద్యార్థులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం చాలా పాఠశాలల్లో వార్షిక పరీక్షలు ఏప్రిల్ 20 వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, ఏప్రిల్ 18న ప్రవేశ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అంటున్నారు"పిల్లలు తమ ప్రస్తుత పాఠశాల పరీక్షలతో బిజీగా ఉన్న సమయంలో మరో ప్రవేశ పరీక్ష రాయడం కష్టసాధ్యం. అందువల్ల సింగరేణి స్కూల్ యాజమాన్యం ఇతర పాఠశాలల పరీక్షల షెడ్యూల్ను పరిగణనలోకి తీసుకుని ప్రవేశ పరీక్ష తేదీని మార్చాలి" అని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా, ఈ ఏడాది ఖాళీ సీట్ల సంఖ్య తక్కువగా ఉండటంపై సింగరేణి కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సీట్ల సంఖ్యను పెంచితే మరింత మంది కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు.ఈ అంశంపై సింగరేణి విద్యా సంస్థ యాజమాన్యం సాను కూలంగా స్పందించి, పరీక్ష తేదీ మార్పు మరియు సీట్ల పెంపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని తల్లిదండ్రులు, కార్మికులు కోరుతున్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డులు నిర్వహించకపోతే ఆందోళనలు








: కేటీఆర్ హెచ్చరిక

**మంచిర్యాల, 12,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థలో మెడికల్ బోర్డులు తక్షణం నిర్వహించకపోతే సంస్థ వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. చాలా కాలం తర్వాత మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం (టిఆర్ఎస్ భవన్)లో కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఈ కార్యక్రమం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో జరిగింది.సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కోసం నిర్వహించే మెడికల్ బోర్డులను నిర్వహించడం లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మెడికల్ బోర్డులు నిర్వహించకపోతే సింగరేణి వ్యాప్తంగా అగ్గిపెట్టిస్తాం, ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, అవినీతి రాజ్యం నెలకొన్నదని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఉన్న సమయంలో 16 వందల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సృజన్ రెడ్డి చెప్పిందే ఇక్కడ అమలవుతోందని ఆరోపించిన కేటీఆర్, ఈ అంశంపై సిట్ లేదా ఏసీబీతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై స్పందిస్తూ, గత నియామకాలపై కాకుండా ప్రస్తుతం జరుగుతున్న అవినీతిపై విచారణ జరగాలని అన్నారు."గాడిదలకు గడ్డి వేసి ఆవు పాలు పిండితే వస్తాయా?" అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించిన ఆయన, ఏసీబీ విచారణకు తాము సిద్ధమేనని స్పష్టం చేశారు.సింగరేణి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను నిలదీయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజయ్ రావు, మాజీ చైర్మన్ రాకేష్, పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం తదితరులు పాల్గొన్నారు.పట్టణంలో రెపరెపలాడిన గులాబీ జెండాలు కేటీఆర్ పర్యటన సందర్భంగా మంచిర్యాల పట్టణంలో గులాబీ జెండాలు రెపరెపలాడాయి. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, భారీగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాలు పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా గర్మిళ్ల ఫ్లైఓవర్, టైగర్ ప్రాంతాల్లో భారీ ఎత్తున జెండాలను ఏర్పాటు చేశారు. చాలా కాలం తర్వాత మంచిర్యాల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు దర్శనమివ్వడం తో కార్యకర్తలు, ప్రజలను ఆకట్టుకున్నాయి.



# ఆసిఫాబాద్‌లో శ్రీ లలిత డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**అజ్మీరా శ్యామ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):**ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లలిత స్కానింగ్ అండ్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా పాల్గొన్నారు. కేంద్రంలోని వైద్య పరికరాలను పరిశీలించిన అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ఆసిఫాబాద్‌లో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. గతంలో స్కానింగ్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు స్థానికంగానే సేవలు అందడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతాయని తెలిపారు. డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు సేవా భావంతో పనిచేస్తూ, ముఖ్యంగా నిరుపేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. పట్టణ అభివృద్ధికి ఇలాంటి వైద్య సదుపాయాలు దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, సెంటర్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# చట్ట సభల్లో ప్రవాస భారతీయులకు నామినేటెడ్ పోస్టులు కల్పించాలి



**జన్నారం,ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)** చట్ట సభల్లో ప్రవాస భారతీయులకు నామినేటెడ్ పోస్టులు కల్పించాలి అని ప్రవాస భారతీయుల విశ్లేషకులు, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి యు ఎ ఇ దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ అన్నారు. ఆయన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఐ అడ్వైజర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్ ఆర్ ఐ పాలసీతో కూడిన గల్ఫ్ బోర్డ్ అధ్యయనంలో భాగంగా మాట్లాడుతూ ప్రవాస భారతీయులు తమ ప్రతీ రక్తపు బొట్టును చెమటగా మార్చి రెమిటెన్స్ రూపంలో దేశానికి పంపిస్తున్నారని, ఇది ఇండియన్ ఫారెక్స్ ను దేశ ఆర్థిక అసమానతలను కాపాడుకోవడం కోసం ఎంతో ఉపయోగ పడుతుంది అని, అలాంటి వారికి చట్ట సభల్లో నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించే విధంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి అని అన్నారు. రాజ్యసభకు కళ, సాహిత్యం, సామాజిక సేవ వంటి రంగాల్లో ప్రతిభ కనబరిచిన వ్యక్తులను నామినేట్ చేసే అవకాశం ఉందని, ఇదే తరహాలో ప్రవాస భారతీయుల ప్రాతినిధ్యం కోసం వారి సంక్షేమం కోసం ఒక ప్రత్యేక బడ్జెట్ తో పాటు నామినేటెడ్ పోస్టులు కోటా వారి కోసం ఏర్పాటు చేయాలని కోరారు. వారి సమస్యల్లో కొన్ని అంటే వీసా, పెట్టుబడులు, డబుల్ టాక్సేషన్, ప్రాపర్టీ వివాదాలు లాంటి సమస్యలు చట్టసభల్లో చెప్పుకునే వీలు కలుగుతుందని, అలాగే భారత్ వారి ఇతర నివాస దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక వారధిగా దేశ, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడు తుంది అని అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంద భీం రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారని తెలిపారు.

## స్వాతి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం




మంచిర్యాల, 12, ఏప్రిల్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్టపై ప్రతి రోజూ వాకింగ్ ట్రాక్ ను శుభ్రపరుస్తూ సేవ లందిస్తున్న నిరుపేద మహిళ శ్రీమతి గంగవ్వకు సహాయంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పెద్ద కుమార్తె స్వర్గీయ శ్రీమతి స్వాతి జ్ఞాపకార్థం, 700 విలువైన ర్యాక్‌ను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక మరియు రాముని చెరువు వాకర్ సభ్యులు గజెల్లి వెంకటయ్య అందజేశారు. గంగవ్వ చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఆమెకు అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక మరియు రాముని చెరువు వాకర్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ సభ్యులు పాల్గొని, గంగవ్వ చేస్తున్న సేవా భావాన్ని కొనియాడారు.

## ఇంటర్ సెకండియర్ ఫలితాలు..

### 19వ స్థానంలో మంచిర్యాల జిల్లా




మంచిర్యాల,12, ఏప్రిల్ (ప్రజా జ్యోతి ):మంచిర్యాల జిల్లా ఇంట ర్ సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. జిల్లాలో మొత్తం నమోదు చేసిన విద్యార్థులలో మంచి ఉత్తీర్ణత శాతం నమోదైంది. మంచిర్యాల (డి)లో మొత్తం 4,741 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 3,396 మంది ఉత్తీర్ణత సాధించి 71.63 శాతం ఫలితాలు నమోదు అయ్యాయి. ఈ ఫలితాలతో జిల్లా రాష్ట్ర స్థాయిలో 19వ స్థానాన్ని దక్కించుకుంది. ఇక రెగ్యులర్ ఒకేషనల్ కోర్సుల్లో 784 మంది పరీక్షలు రాయగా, 601 మంది ఉత్తీర్ణులై 76.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ప్రైవేట్ అభ్యర్థు లలో 486 మంది పరీక్షలకు హాజరుకాగా, 162 మంది మాత్రమే ఉత్తీర్ణులై 33.33 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఒకేషనల్ ప్రైవేట్ విభాగంలో 46 మంది పరీక్షలు రాయగా, 25 మంది ఉత్తీర్ణులై 54.35 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## శాంతిఖని గనిని సందర్శించిన టిఎన్టియుసి నాయకులు




మంచిర్యాల, 12, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):"కార్మిక బాట" కార్యక్రమంలో భాగంగా టీఎన్టియుసి నాయకులు మొదటి షిఫ్ట్‌లో శాంతిఖని గనిని సందర్శించారు. ఈ సందర్భంగా గని మేనేజర్, ఏజెంట్‌లతో గని భవిష్యత్తుపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టీఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు టి. మణిరామ్ సింగ్ మాట్లాడుతూ, శాంతిఖని గనిలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నప్పటికీ భూగర్భ పరిస్థితులు, అధికారుల సర్వే అంచనాల్లో లోపాల కారణంగా ఉత్పత్తి నిలిచిపోయిందని విమర్శించారు. ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించినప్పటికీ ఫలితం లేకపోవడం అధికారుల వైఫల్యమని తెలిపారు. ఈ పరిస్థితికి కార్మికులను బాధ్యులుగా చూపడం సరైంది కాదని అన్నారు. గనిని సాంకేతికంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా వాటిని ఉపయోగించుకోవడం లేదని ఆరోపించారు. మరో టన్నెల్ త్రవ్వడం, యంత్రాలను వినియోగించడం ద్వారా గనిని మరో 10--15 సంవత్సరాలు నడిపే అవకాశం ఉందని సూచించారు. అలాగే 43వ డీప్‌లో కూడా పనులు కొనసాగించే వీలుందని చెప్పారు. ఇప్పటికే మాన్‌పవర్ తగ్గిస్తూ, బదిలీలు చేస్తూ, కాంట్రాక్టీకరణ వైపు యాజమాన్యం అడుగులు వేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గనిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం బాధాకరమన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే శాంతిఖనిపై దృష్టి సారించి భూగర్భంలో ఉన్న బొగ్గు నిల్వలను వెలికి తీయడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపయోగం లేకుండా భారీగా ఖర్చు చేసిన యంత్రాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దెల నారాయణ, గడిపల్లి శంకర్, హరిబాబు, ఎస్.ఎస్. పాండే, గైని తిరుపతి, బి. కుమార్, ఎం. గోపాల్, బి. సత్యనారాయణ, మేకల నర్సింగ్ తదితర కార్మిక నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జిగా కాదాసి రవీందర్ నియామకం




మంచిర్యాల, 12 ఏప్రిల్ (ప్రజా జ్యోతి): బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్జీ కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ, తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఇంచార్జీలు, చీఫ్ సెక్టార్ ప్రభారీ అతర్ సింగ్ రావు (మాజీ ఎమ్మెల్సీ), మరో చీఫ్ సెక్టార్ ప్రభారీ సురేష్ ఆర్య ఆదేశాల మేరకు, రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి. చంద్రశేఖర్ ముదిరాజ్ సూచనలతో కీలక నియామకం చేపట్టారు. జోన్-2 (వరంగల్) పరిధిలోని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కాదాసి రవీందర్‌ను నూతన పార్లమెంట్ ఇంచార్జిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ప్రకటించారు. బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం, పార్టీని బలోపేతం చేయడంలో ఆయన తన వంతు బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. జోన్‌లో చీఫ్ జోన్ ఇంచార్జ్‌ల పర్యవేక్షణలో రవీందర్ పని చేస్తారని తెలిపారు.

# పుష్కర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి





### రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. అండ్ ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్

మంచిర్యాల, 12, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని రహదారులు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్, సి.ఆర్.ఎన్. అండ్ ఎండి టి.జి.ఆర్.డి.సి. అధికారి మోహన్ నాయక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యలతో కలిసి దేవాదాయ, నీటిపారుదల, మున్సిపల్, విద్యుత్ శాఖల అధికారులతో పుష్కర ఏర్పాట్లకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కర ఏర్పాట్లలో భాగంగా ప్రజా ప్రయోజనకరమైన సౌకర్యాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేవాదాయ శాఖ పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతంలో ఏర్పాటు చేసే పుష్కర ఘాట్ల వద్ద గల ఆలయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన తాత్కాలిక సౌకర్యాల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. టైర్-1 పనులలో భాగంగా పుష్కర ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు సరైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పుష్కర ఘాట్లకు చేరుకునే మార్గాలలో రహదారుల మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద స్నాన సౌకర్యాలు, భక్తుల కోసం మెట్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, ఫుట్‌పాత్‌లు, లైటింగ్ ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ల వద్ద అవసరమైన విద్యుత్ స్తంభాలు, తీగల ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి పుష్కర ఘాట్ ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్ర పుటల్లో ఒక ధ్రువతార

కష్టజీవుల ఆలనా పాలనలో మానవతా వాది

-- స్వర్గీయ సుబ్బయ్య దొర

**మంచిర్యాల, 12 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**దేశానికి వెలుగులు పంచుతున్నది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) చరిత్రలో ఎన్నో మధుర జ్ఞాపకాలు నిలిచాయి. వాటిలో ఒక వెలుగొందే అధ్యాయం స్వర్గీయ సుబ్బయ్య దొర సేవలది.సింగరేణి మొత్తానికి చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేసిన సుబ్బయ్య దొర కార్మిక వర్గానికి విశిష్ట సేవలు అందించి "సింగరేణి యుగపురుషుడు"గా పేరుపొందారు. కేవలం పరిపాలకుడిగానే కాకుండా, మానవతా విలువలు కలిగిన నాయకుడిగా కార్మికుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు.నిరక్షరాస్యులైన కార్మికుల పిల్లలకు విద్య అందించాలనే సంకల్పంతో కంపెనీ ద్వారా పాఠశాలలు, విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేసి విద్యాదాతగా నిలిచారు. కార్మిక సంక్షేమంపై ఆయన చూపిన శ్రద్ధ సింగరేణి అభివృద్ధిలో కీలక మలుపు తిప్పింది.అడిగిన అవసరాలకు రెట్టింపు సౌకర్యాలు కల్పిస్తూ కార్మికుల సంక్షేమాన్ని తన ధ్యేయంగా తీసుకున్న సుబ్బయ్య దొర పాలన సింగరేణి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడింది. సాదాసీదా జీవనం, నిబద్ధతతో కూడిన పరిపాలన ఆయన ప్రత్యేకత.తన పదవీ విరమణ



సందర్భంగా కూడా సుమారు 50 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా ఆయన ఉద్యోగ విద్యాదాతగా గుర్తింపు పొందారు. ఆయన హయాంలో కార్మికవాడల్లో రాత్రి వయోజన విద్యా కేంద్రాలు, వెల్ఫేర్ కమ్యూనిటీ హాళ్లు, గోడచిత్రాలు, చెమాన్లు, ఉద్యానవనాలు, దేవాలయాలు నిర్మించడం ద్వారా కార్మిక కుటుంబాల సామాజిక--సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడ్డారు. సింగరేణి కార్మిక వర్గానికి ఆయన అందించిన సేవలు, చూపిన మానవతా దృక్పథం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కార్మికులు స్మరించుకుంటున్నారు.

# వేగం కన్నా ప్రాణం ముఖ్యం










రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అలైవ్... అలైవ్" కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగించాలి

రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్

అర్మ్‌డ్ అధికారులు, సిబ్బంది నూతన పోలీసు నివాస భవనాలను ప్రారంభించిన డీజీపీ

**మంచిర్యాల, 12 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ పేర్కొన్నారు. అర్మ్‌డ్ అధికారులు, సిబ్బంది కోసం నిర్మించిన నూతన పోలీసు నివాస భవనాలను ఆదివారం ఆయన ప్రారంభించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు విచ్చేసిన డీజీపీ బి. శివధర్ రెడ్డిని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల పోలీస్ అధికారులు పూల మొక్క అందజేసి ఘనంగా ఆహ్వానించారు. సాయుధ పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అలైవ్... అలైవ్" కార్యక్రమాన్ని ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ప్రస్తుతం సామాజిక సమస్యగా మారాయని, వాటిపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని అన్నారు.ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే "అలైవ్... అలైవ్" కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ప్రమాదాల వల్ల జరిగే మరణాలను తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు."వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరేలా చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై శిక్షణలు, సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం ప్రాణాంతకమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో బాధితుల కుటుంబాల అనుభవాలను ప్రజలతో పంచుకోవడం ద్వారా మరింత అవగాహన పెరుగుతుందని చెప్పారు. అలాగే నేటి పరిస్థితుల్లో నేరాలు కొత్త రూపాలు దాల్చుతున్నాయని, టెక్నాలజీ వినియోగంతో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల అధికారులు సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజల్లో కూడా చైతన్యం కల్పించాలని సూచించారు. అనంతరం గోదావరిఖని ఐబీ కాలనీలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 12.29 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్ క్వార్టర్స్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులు 22, ఫిబ్రవరి,2024న ప్రారంభమయ్యాయి. ఇందులో ఒక ఏసీపీ హౌస్, రెండు ఆర్ఐ క్వార్టర్స్, నాలుగు ఆర్ఎస్ఐ క్వార్టర్స్, 12 ఏఆర్ఎస్ఐ క్వార్టర్స్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ల కోసం నివాస గృహాలు నిర్మించారు.పోలీసు సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఆధునిక భవనాలు సిబ్బందికి మంచి నివాస వాతావరణం కల్పించడంతో పాటు పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పోలీసులు ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్టీజోన్- ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టీజీపీఐసీఎస్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి. గీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నసిర్పూర్ (టి)శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**ఏప్రిల్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కాగజ్ నగర్: మండలంలోని ఈజ్గాం గ్రామంలో సిరిశెట్టి పద్మ-ఎల్లాగౌడ్ ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలయ్యేలోపు లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు అగ్గిల్ల సంగీత శ్రీనివాస్, బికాస్ ఘరామీ నాయకులు బోర్కుట్ లక్ష్మణ్, లోనారే రవీందర్, అశోక్, తిరుపతి గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పక్షులకు జీవనదారం గా మారిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్



**ఏప్రిల్ 12, సిర్పూర్ (టి)నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ సమీపంలోని పెద్దవాగు ప్రవహిక ప్రాంతంలో పక్షులకు అదేవిధంగా చీమలకు గింజలు మట్టి పాత్రలలో నీళ్లు అందించి జీవన ఆధారంగా మారిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ అనేక పక్షులకు ప్రాణ వాయుగ మారి పక్షులకు ఆహారం, నీరు అందించి సేవ చేస్తున్నారు.సమాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ మాట్లాడుతూ... చెట్లు తగ్గిపోవడంతో నీరు అందుబాటులో లేకపోవడం వంటి మారుతున్న జీవవాతావరణ పరిస్థితుల్లో చిన్ని జీవులు మృత్యువాత పడుతున్న వాస్తవాన్ని గుర్తించి ప్రకృతికి తన వంతు సేవ చేయాలని లక్ష్యంతో వారికి జీవనాధారం గా సేవ చేస్తున్నానని అన్నారు.అదేవిధంగా ఎనిమిదేళ్లుగా వేసవి కాలం వచ్చిందంటే మొదట పక్షుల కోసమే తలపెట్టే పని నీటి పాత్రలు, గింజలు ఏర్పాటు ఇది కేవలం మానవత్వపు స్పందన కాదు. సమాజానికి సున్నితంగా వినిపించే ప్రకృతి ఆర్తనదానికి ఇచ్చిన స్పందనని ఒక నీటి పాత్ర కొద్దిగా గింజలు పెట్టడం కష్టం కాదు కానీ ఆచరించడం బాధ్యత అనే సందేశానికి కార్యాచరణగా ఈ ప్రయత్నం మరింత విస్తరించాలని ప్రతి వీధిలో ఇంటి ముందు ఒక చిన్న నీటి పాత్ర ఉన్న పరిసరా లలోని ఎన్నో పక్షులకు జీవితం మారుతుందని, పర్యావరణ ప్రేమికులకే కాదు మనిషిగా మిగిలి పోవాలనుకునే ప్రతి ఒక్కరికి మార్గదర్శక ముగా నిలుస్తుందని పేర్కొన్నారు

# వారి ప్రేమే నా పెద్ద అవార్డు... డాక్టరేట్ గౌరవాన్ని కార్మికులతో పంచుకున్న డాక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి



**మంచిర్యాల, 12,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** "హమాలీ కార్మికుల ప్రేమే నాకు పెద్ద అవార్డు" అని ఇటీవల డాక్టరేట్ గౌరవం అందుకున్న కార్మిక నాయకుడు డాక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 4న న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన కార్యక్రమంలో, సౌత్ ఆఫ్రికాకు చెందిన వేబిక్ యూనివర్సిటీ నుంచి ఆయన ఈ డాక్టరేట్‌ను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఢిల్లీ బ్రాంచ్ ప్రతినిధులు, ఎంపీలు, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం 41 ఏళ్లుగా కార్మిక సమస్యల పరిష్కారానికి చేసిన నిరంతర కృషికి గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని 170 మెంబర్స్ యూనియన్ కోల్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్, లెవెలింగ్, తర్పాలిన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. బొకేలు అందించి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌కు చెందిన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యూనియన్ కమిటీ సభ్యులు భీరయ్య, రాజేష్, రమేష్, మల్లయ్య, మల్లేష్, సత్తయ్యల ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన 40 ఏళ్ల కార్మిక ఉద్యమ అనుభవంలో భాగంగా కోల్ లారీ లోడింగ్, అన్‌లోడింగ్, లెవెలింగ్, తర్పాలిన్ హమాలీ కార్మికుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేయించామని తెలిపారు. కార్మికులు బాగుంటే నాయకులు బాగుంటారని, కాంట్రాక్టర్లు కూడా అభివృద్ధి చెందుతారని చరిత్ర చెబుతోందని అన్నారు. అదేవిధంగా సింగరేణి ప్రాంతంలోని అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. పరిశ్రమల అభివృద్ధికి కార్మికుల శ్రమే పునాది అని, వారి కష్టపాటు సంస్థలను ముందుకు నడిపిస్తుందని తెలిపారు. తనపై ప్రేమ, అభిమానం, నమ్మకంతో ఈ సన్మానం నిర్వహించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# అరైవ్... అలైవ్ ఒక ఉద్యమంగా సాగించాలి

**డీజీపీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్**

**రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ**

**"అరైవ్... అలైవ్" ద్వారా ట్రాఫిక్ నిబంధనలు, డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై చైతన్యం**






**మంచిర్యాల/బెల్లంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా "అరైవ్... అలైవ్" పేరుతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి, ఐజీ, రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాకుండా ప్రభుత్వ సమగ్ర విధానంలో భాగమని తెలిపారు. "99 రోజుల యాక్సిడెంట్స్ ఫ్రీ డ్రైవ్" లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్, ఎక్సైజ్ తదితర శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఉద్యమ స్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. "మన గ్రామం, మన కాలనీలో ఒక్క ప్రాణం కూడా ప్రమాదంలో కోల్పోకూడదు" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "అరైవ్... అలైవ్" కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై మరింత అవగాహన అవసరమన్నారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రాణాల కంటే విలువైనది మరొకటి లేదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి సరిగా బిగించుకోవాలని, నాలుగు చక్రాల వాహనదారులు డ్రైవర్‌తో పాటు అందరూ సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, అధిక వేగం, అధిక లోడింగ్ వంటి



ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లకు సూచిస్తూ, ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, ప్రమాదం జరిగితే కుటుంబాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి డీజీపీ చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సబ్‌డివిజన్ సీఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఐలు తదితరులు మరియు సుమారు 200 మంది పోలీసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు....

**మళ్లీ టిఆర్ఎస్**

**బీఆర్ఎస్‌గా మార్చడం వల్ల నష్టపోయాం**

**2027లో ప్రజా సమస్యలపై పాదయాత్ర**



**మంచిర్యాల, 12,ఏప్రిల్ ( ప్రజా జ్యోతి ):** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంచిర్యాల జిల్లాలకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 2022లో టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చుకోవడం వల్ల పార్టీకి నష్టం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాదాపుగా ఒప్పుకున్నారు.. ఆదివారం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన పలు కీలక అంశాలను పంచుకున్నారు. తమ పార్టీ పేరు మార్పుపై క్యాడర్‌లోనూ, ప్రజల్లోనూ గందరగోళం నెలకొందని, మళ్లీ టీఆర్ఎస్‌గానే ఉంటాం "టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చడం వల్ల మేం నష్టపోయాం అన్నారు. మళ్లీ టీఆర్ఎస్‌గానే ఉండాలనుకుంటున్నాం" అని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పార్టీ పేరు మార్పు నిర్ణయం వల్ల గ్రాస్‌రూట్ స్థాయిలో కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల్లో కూడా పాత పేరుతోనే గుర్తింపు ఎక్కువగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2027లో పాదయాత్ర పార్టీ లో ప్రజల మధ్య ఏర్పడిన దూరాన్ని తగ్గించేందుకు 2027లో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. "పదేళ్ల పాలనలో మాకు, ప్రజలకు మధ్య కొంత గ్యాప్ ఏర్పడింది. ఈ గ్యాప్‌ను తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతాం" అని తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించడమే ఈ పాదయాత్ర లక్ష్యమన్నారు. 'జైలుకెళ్తేనే " సీఎం" అవుతారనేది భ్రమ' అని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందిస్తూ "జైలుకెళ్తేనే సీఎం అవుతారనేది ఒక భ్రమ మాత్రమే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజల్లో పార్టీపై ఉన్న అపోహలను తొలగించి మళ్లీ విశ్వాసం పొందే దిశగా కృషి చేస్తామని తెలిపారు. పార్టీ పేరు మార్పు, భవిష్యత్ కార్యాచరణపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్‌లో భవిష్యత్ వ్యూహాలపై ఈ వ్యాఖ్యలు ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు ఈ అంశాలపై అభిప్రాయపడుతున్నారు.

# ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్...



మంచిర్యాల కన్నెపల్లి నూతన భవనం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి









**మంచిర్యాల, 12 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డి ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కలిసి కన్నెపల్లికి చేరుకున్నారు. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి డీజీపీకి ఘన స్వాగతం పలికారు. పూజారులు పూర్ణకుంభంతో ఆతిథ్యం అందించగా, అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కన్నెపల్లిలో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని డీజీపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, పోలీస్ అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. అనంతరం నూతన పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ భాస్కర్ రావును కుర్చీలో కూర్చోబెట్టి డీజీపీ, ఐజీ, ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మరింత చేరువగా ఉండి మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ అత్యాధునిక భవనాన్ని నిర్మించామని తెలిపారు. ప్రజా రక్షణలో సాంకేతికత వినియోగాన్ని పెంచి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నూతన భవనం ద్వారా మెరుగైన పోలీసింగ్‌తో పాటు ప్రజలకు సేవలు వేగవంతం అవుతాయని, ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఉన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలను నాటారు.

## రెబ్బెన పాత పోలీస్ స్టేషన్ ఆధునిక గ్రంథాలయంగా రూపాంతరం

డీజీపీ బి. శివధర్ రెడ్డి చేతుల మీదుగా గ్రంథాలయ ప్రారంభోత్సవం

పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ప్రత్యేక గ్రంథాలయం ప్రారంభం

యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ సూచన







**ఆసిఫాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని పాత పోలీస్ స్టేషన్‌ను పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం ఆధునిక గ్రంథాలయంగా అభివృద్ధి చేసి ఆదివారం రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ గ్రంథాలయం ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు మెరుగైన చదువు వాతావరణం కల్పించడం, పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ప్రస్తుత వ్యవహారాల పుస్తకాలు, అలాగే వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన గ్రంథాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ఐ వెంకటకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్సి కోసం పోరాటం చేయక తప్పదు...



**జన్నారం,ఏప్రిల్12(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం పిఆర్సి గడువు దాటిన ఏం ఇప్పటివరకు పిఆర్సి నివేదిక తయారు చేయించడంలో ఉద్దేశపూర్వక ఆలస్యాన్ని నిరసిస్తూ పోరాటం చేయక తప్పదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలు ముఖ్యంగా జిపిఎఫ్ టీఎస్జిఎల్ఐ తదితర పార్ట్ ఫైనల్ లాంటి ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మునివ్వడంలో కూడా ఆలస్యం చేస్తున్నదని ఇది సరైన పద్ధతి కాదని ఉపాధ్యాయుల న్యాయపరంగా రావాల్సిన హక్కుల సాధన కోసం మరోసారి ప్రభుత్వంతో పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం జన్నారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు డిఏలు మరియు సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన పారితోషికం వెంటనే చెల్లించాలని పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేలా ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించే ఈ కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలని డీమండ్ చేసారు. ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలన్నీ చెల్లించాలని పదవి విరమణ కార్యక్రమాన్ని అధికారికంగా మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సుగుణాకర్, రాజేందర్ పాల్గొన్నారు.

## రెబ్బెనలో పాత పోలీస్ స్టేషన్ ను ఆధునిక సదు పాయాలతో

గ్రంథాలయంగా మార్చి ప్రారంభించిన రాష్ట్ర డిజిపి శశిధర్ రెడ్డి



**ఏప్రిల్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన లోని పాత పోలీస్ స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో గ్రంథాల యంగా మార్చి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉపయోగ పడేలా పుస్తకాలు, స్టడీ మెటీరియల్, ప్రస్తుత వ్యవహారాల గ్రంథాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గ్రామీణ యువతకు ఉన్నత విద్య, గ్రూప్స్ లాంటి పోటీ పరీక్షలను చదువుకోవాలనే వాతావరణం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నితికా పంత్, ఏఎస్పీ చిత్తరంజన్, సీఐ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా స్థలం ఆక్రమణ యత్నం

-- మాదిగల ఆగ్రహం

15 ఏళ్ల భూమిపై వివాదం -- ఆత్మగౌరవం దెబ్బతింటుందని ఆందోళన

ఇస్తాం గ్రామంలో భూ వివాదం -- ఎమ్మార్పీఎస్ నాయకుల పరిశీలన

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఇస్తాం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె స్థలంపై వివాదం నెలకొంది. గత 15 ఏళ్లుగా మాదిగ, ఉపకులాల ఆధీనంలో ఉన్న ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకుడు రేగుంట కేశవ్ రామ్ మాదిగ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఆయనతో పాటు పిట్టల సత్యనారాయణ, నక్క విజయ్, రేగుంట మహేష్ మాదిగలు పాల్గొన్నారు. మాస్టిన్, సింధు ఉపకులాల ప్రజలతో మాట్లాడి భూ వివాదంపై వివరాలు సేకరించారు. స్థానికుల వివరాల ప్రకారం, ఈ స్థలంలో ప్రతి సంవత్సరం బాబు జగ్జీవన్ రామ్, బి.ఆర్. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ స్థలం మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై జేసీబీతో గుంతలు త్రవ్వడం, ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా



స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యలను మాదిగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. తమ ఆధీనంలో ఉన్న భూమిని ఇతరులకు అప్పగించడం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని పేర్కొన్నాయి. ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులు స్పందించి స్థలాన్ని మాదిగ ఉపకులాలకు అప్పగించాలని కోరారు. అలాగే సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**


**మంచిర్యాల, 12 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ ఆర్టిజన్ల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, విద్యుత్ కార్మికుల శ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ చేస్తోందని ఆరోపించారు. విద్యుత్ ఆర్టిజన్లు, అన్‌మ్యాండ్ మరియు పీస్ రేట్ కార్మికుల సమస్యలను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. విద్యుత్ ఆర్టిజన్లు, బిల్ కలెక్టర్లు అతి



తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీస్ రేట్ కార్మికులకు జి.ఓ. 11 ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, కమలాకర్ రావు, కుర్రే చక్రవర్తి, జయరామ రావు, ముదాం మల్లేష్, నాగుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆడే గజేందర్

**నేరడిగొండ, ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి :** ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్ సోదరుడు కేతావత్ సర్దార్ సింగ్ కుమార్తె వివాహ వేడుక ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదికపై నూతన వధూవరులను కలిసి, వారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా జీవితాన్ని ప్రారంభించబోతున్న జంటకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రముఖులు



పాల్గొన్నారు. వేడుకకు పెద్ద ఎత్తున బంధుమిత్రులు హాజరై సందడి చేశారు.

## ఆసిఫాబాద్‌లో వినూత్న అవగాహన కార్యక్రమం

## హెల్మెట్ చౌక్ ప్రారంభం

హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడండి: డిజిపి శివధర్ రెడ్డి

ద్విచక్ర వాహనదారులకు హెచ్చరికగా 'హెల్మెట్ చౌక్'

ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచే వినూత్న ప్రయత్నం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద భారీ హెల్మెట్ ఆకారంలో నిర్మించిన "హెల్మెట్ చౌక్"ను రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ వినియోగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం, వాటిని కచ్చితంగా పాటించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వెల్లడించారు. "హెల్మెట్ చౌక్" రోడ్డు భద్రతకు ప్రతీకగా నిలిచి, ప్రజలకు నిరంతరం సందేశాన్ని చేరవేస్తుందని తెలిపారు. అలాగే, రోడ్డు నియమాలను పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తమ భద్రతకు అత్యవసరమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో 'శ్రీ లలిత స్కాన్ సెంటర్' ప్రారంభం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ లలిత స్కాన్ సెంటర్'ను ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ స్కాన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ. అహ్మద్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, విప్ నల్లాల ఓదెలు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, వైద్య రంగ ప్రముఖులు మరియు ఇతర అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సెంటర్ ద్వారా అత్యాధునిక స్కానింగ్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు అందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఇలాంటి ఆరోగ్య కేంద్రాలు మరింత పెరగాలని సూచించారు. జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి





## అంబేద్కర్ ఆలోచన పరుల వేదిక పిలుపు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆ వేదిక నిర్వాకులు సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు డాక్టర్ గోవర్ధన్ ఎండి ఇసాక్ చందర్ బి శంకర్ లు పేర్కొన్నారు. ఆదివారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ లాంటి మహనీయుడు భారతదేశంలో జన్మించడం వల్లనే దేశ ప్రగతి ప్రజల సంక్షేమం సాధ్యమైందని చెప్పారు. అహర్నిశలు రాజ్యాంగం రచించడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. అంబేద్కర్ లేకపోతే రాజ్యాంగం లేదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు కల్పించి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్న అందరు కూడా ఆయన జయంతిని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ రాజ్యాంగం ప్రస్తుతం ఉందని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలని కూడా తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ రాలి ఈ ర్యాలీ రాష్ట్రీయ రహదారి జయశంకర్ చౌరస్తా నుండి కోల్ బెల్ట్ రోడ్డు మీదుగా ఆయా కాలనీల మీదుగా మార్కెట్ చేరుకొని అంబేద్కర్ వద్ద ముగుస్తుందని చెప్పారు. అనంతరం రాత్రి 7 గంటలకు మందమరి మార్కెట్ సెంటర్లో అంబేద్కర్ చిత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు అన్నింటిని విజయవంతం చేసేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ తోపాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అంబేద్కర్ చెప్పినట్లు బోధించు సమీకరించి పోరాడు అనే నినాదంతో సంఘటిత శక్తిని చాటాలని చెప్పారు. ఈ సమావేశంలో సభ్యులు ఆయా కుల సంఘాల నాయకులు జే పోషం కనకం రవీందర్ దాసరి నరసింహ పాత వీరస్వామి దుర్గం రాంబాబు తుంగ పిండి శ్రీనివాస్ అనిల్ డాక్టర్ శ్రీనివాస్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య నర్సింగ్ హోమ్ లో టిఎస్యుటిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

**ది టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్:బిబి**

**ఏప్రిల్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిరిపూర్(టి) నియో జకవర్గంలోని కాగజ్నగర్ మండలం లో ఉన్న స్థానిక ఆదిత్య నర్సింగ్ హోమ్, లో టిఎస్‌యూటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతులు అదేవిధంగా టిఎస్‌యూటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, యువత, సామాజిక కార్యకర్తలు భారీగా హాజరై స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ మాట్లాడుతూ, రక్తదానం మనిషి చేయగలిగిన అత్యున్నత సేవలలో ఒకటని తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం ఏదీ లేదని, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు ప్రాణదానం చేసే శక్తి రక్తదానానికే ఉందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి మూడు నుండి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని, సమాజంలో రక్త కొరత సమస్యను తగ్గించేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అతిథులు హాజరైన మున్సిపల్ ఛైర్పర్సన్ షాహిన్ సుల్తానా మరియు వైస్ ఛైర్పర్సన్ అనిత మాట్లాడుతూ, సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లోనూ, యువతలోనూ సేవాభావాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయాల్లో రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని, అలాంటి సమయాల్లో రక్తదాతల సహకారం ఎంతో కీలకమని చెప్పారు. ప్రతి ఒక్కరూ రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు




ఇతరులను కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, నిర్వాహకులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముగింపులో సమాజ సేవలో భాగంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి ప్రధాన కార్యదర్శి ఉష్కన్న, మంచిర్యాల జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి రాజవేణు, డా రావూజీ, డా సునీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, కాగజ్నగర్ ఎంఈఓ ప్రభాకర్, మేడి చరణ్‌దాస్, చిలుకూరి సత్యనారాయణ, కటుకం మధుకర్, జిల్లా నాయకులు ఇందు రావు, ప్రీతి, రమేష్, రాజ కమలాకర్ రెడ్డి, మహిపాల్, దుర్గయ్య, సుభాష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు త్రివేణి,వినోద, ఆనందకుమార్,శ్రీనివాస్, పావని, అనిత, ముంజం శ్రీనివాస్, ఈర్ల సునీల్, డి సంతోష్, మండలాల నాయకత్వం మహేష్, బాలకృష్ణ, హరీష్, మహేందర్, సచిన్, మల్లన్న,సాయి, వినోద్, గుణాకర్, మూర్తి, రవి,, పృథ్వి తదితరులు పాల్గొన్నారు

## ఇంచార్జి సర్వేయర్ తో ప్రజలకు సేవలు అందేనా!



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్12 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల పట్టణంలో భూమి కొలతల వ్యవహారంలో పరిస్థితులు రోజు రోజుకీ క్లిష్టంగా మారు తున్నా యి. తహసీల్దార్ కార్యాల యంలో సర్వేయర్ లేకపోవడం ఇన్‌చార్జ్ వ్యవస్థపై ఆధారపడ డం వల్ల ప్రజలకు ఎదురవు తున్న ఇబ్బందులు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భూమి వివాదాలు,కొలతల సమస్యలు,పాస్‌బుక్స్ సవరణలలో సర్వేయర్ పాత్ర కీలకం.గత ఏడాది జూన్ 4న చోటుచేసుకున్న ఒక సంఘటన ఈ పరిస్థితికి దారితీసింది. అప్పటి రెగ్యులర్ సర్వేయర్ అవినీతి ఆరోపణలతో ఏసీబీ అధికారులకు చిక్కడం మంచిర్యాల లో సంచలనం సృష్టించింది.ఆఘటన తర్వాత సర్వే వ్యవస్థలో ఒక ఖాళీ ఏర్పడి,దానిని ఇన్‌చార్జ్ సర్వేయర్‌తో నింపే ప్రయత్నం చేశారు.ప్రస్తుతం హాజీపూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్‌కు మంచిర్యాల తహసీల్దార్ కార్యాల యంలో ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.కానీ ఇది తాత్కాలిక పరిష్కారమే అయినప్పటికీ, ప్రాక్టికల్‌గా అనేక సమస్యలకు కారణమవుతోంది. హాజీపూర్ మండలం విస్తీర్ణం ఎక్కువగా ఉండడం,గ్రామాలు ఎక్కువగా ఉండటం వల్ల ఆ సర్వేయర్ అక్కడే ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. ఫలితంగా మంచిర్యాలలో సర్వే పనులు నిర్లక్ష్యం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలు చెబుతున్నదేమిటంటే – భూమి కొలత కోసం దరఖాస్తు చేసిన తర్వాత వారాల తరబడి స్పందన లేకపోవడం,తేదీలు వాయిదా పడడం,అధికారులు అందుబాటులో లేకపోవడంవంటి సమస్యలు సాధారణమైపోయాయి.కొన్ని సందర్భాల్లో అత్యవసరమైన సర్వే పనులు కూడా నెలల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.దీనివల్ల భూమి కొనుగోలు, అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు కూడా ఆలస్యమవు తున్నాయి.ఒకే అధికారి రెండు మండలాల బాధ్యతలు చేపట్టడం వల్ల ఎక్కడా పూర్తి స్థాయిలో సేవలు అందించడం కష్టమవు తోంది.ఇది చివరికి ప్రజలకే నష్టం కలిగిస్తోంది.స్థానిక ప్రజలు, రైతులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈపరిస్థితిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."రెగ్యులర్ సర్వేయర్ లేకపోతే మా పనులు ఎప్పటికీ పూర్తికావు" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ సర్వేయర్ నియ మించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రాందాస్ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ



**ఏప్రిల్ 12, సి ర్పూర్ (టి) ని యోజకవర్గ ప్రతి నిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని కౌటాల మండలం పార్డి గ్రామంలో రాందాస్ కుటుంబానికి మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారుఅనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల రాందాస్ మరణించడం తో, ఆ కుటుంబ పరిస్థితిని గమనించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, కోనేరు కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆధైర్య పడవద్దని మీ కుటుంబా నికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బియ్యం, నూనె, పప్పులతో కూడిన రేషన్ సామాగ్రిని అందజేశారు.

## ఖానాపూర్లో నేడు బిజెపి విజయోత్సవ ర్యాలీ

**రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు రాక**




**ఖానాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ఇటీవల జరిగిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నందున ఈనెల 13 మంగళవారం ఉదయం విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు నలుగురు బిజెపి కౌన్సిలర్లు గెలిచిన మరో ముగ్గురు టిఆర్ఎస్ సభ్యుల పొత్తులో చైర్మన్ పీటన్ని బిజెపికి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ అంకం మౌనిక మహేందర్ వరించింది ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు పాల్గొని ప్రారంభించగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గడం నగేష్ నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి శాసనసభ్యులు రామారావు పటేల్ తో పాటు బిజెపిమున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి బండి పెల్లి సింధుజ గుమ్మల ఆనంద్ కుమార్ లతోపాటు జిల్లా అధ్యక్షుడు రా రితిష్ రాథోడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ రవీందర్ రెడ్డి ఉపేందర్ ఎన్నిగందు ల నారాయణ కీర్తి మనోజ్ అనిల్ రావు అసెంబ్లీ ఇన్చార్జ్ అంకశీ మహేందర్ పడల రాజశేఖర్ మంత్ర రాజశీ సురేష్ తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల నిరితిష్ రాథోడ్

## రోడ్డు ప్రమాద బాధితులని పరామర్శించిన మున్సిపల్

**వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్**



**ఖానాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబుసన్ ఆసుపత్రి వెళ్లి పరామర్శించారు కడెం మండలం ఉదంపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా మెరుగైన వైద్య చికిత్సలు అందించి బాధితులు త్వరలో కోల్కొనేలా చూడాలని వైద్యాధికారులతో అన్నారు రోడ్డు ప్రమాదలు తగ్గేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని మనిషికి అన్నిటికన్నా ప్రాణమే మిన్న అని వాహనదారులు వాహన చోదకులు ఆలోచించి జాగ్రత్తగా పయనించాలని వైస్ చైర్మన్ సోయా హుస్సేన్ కోరారు బాధితులుత్వరలో కోలుకోవాలని ఆకాంక్షించాలి

## కోనేరు పోనప్ప నిత్య అన్నదాన సత్రంలో 9వ రోజుకు చేరుకున్న అంబలి పంపిణీ

**ప్రజల నుండి మంచి స్పందన మానవత్వా నికి నిలువెత్తు నిదర్శనం సేవే లక్ష్యంబి మాన వత్వమే మార్గం మరింత మందికి ఆదర్శం: మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప:**





**ఏప్రిల్ 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ బస్టాండ్ ఎదురుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నదాన సత్రంలో తొమ్మిది రోజుకు చేరుకున్న అంబలి పంపిణీ,మండుతున్న ఎండల మధ్య కూలి పనులకు వెళ్లే కార్మికులు, ప్రయాణికులు, వృద్ధులు ఎండ వేడిని తట్టుకుని ఉపశమనం పొందాలని లక్ష్యంతో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ.ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ అంబలిని వినియోగించు కుంటూ ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం కేవలం సేవ మాత్రమే కాకుండా, మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తోంది. అన్నారు. స్థానిక ప్రజల నుంచి స్పందన వస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రజలు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుండి విశేష ప్రశంసలు అందుకుంటున్న సిర్పూర్ (టీ) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మరింత మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రజలు అన్నారు. సేవే లక్ష్యం మానవత్వం మార్గమని కోనప్ప అంటున్నారు.

## సొంతింటి కల సాకారం చేసిన ఇందిరమ్మ పథకం

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా -- నారాయణ**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా, వాంకిడి: వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరానగర్లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు రంగు ఇశ్వరి--సురేష్ దంపతుల నూతన గృహప్రవేశ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ హాజరై పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అప్పటి డీసీసీ అధ్యక్షులు, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు నాయకత్వంలో అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని నిర్ణయించామని, ఆ విధానానికి కట్టుబడి అర్హులైన పేదలకు ఇళ్లు అందించామని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు జాబోరే గణేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మండోకర్ అనిల్, మండల సెక్రటరీ సేందే హనుమంతు, కాంగ్రెస్ నాయకుడు ఉప్రే ధర్మ, ఇతర నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం

**ఇచ్చోడ మండల హెడ్ క్వార్ట ర్స్ లో 40 సీసీటీవీ కెమెరాల ప్రారంభం**

**24 గంటలు నేర నియంత్రణలో కృషి చేసేది సీసీటీవీ కెమెరా**

**మరింత విస్తృతంగా ప్రజలు ప్రతి ఒక్కరు కెమెరాల ఏర్పా టు కృషి చేయాలని పిలుపు**

**గంజాయి వల్ల కలుగు అనా ర్థాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**






**ఇచ్చోడ, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** నేరాలను అరికట్టడంలో సీసీ టీవీ కెమెరాలు కీలక పాత్ర పో షిస్తున్నాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడ మండల హెడ్ క్వార్టర్స్లో ఏ ర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సీసీటీవీ కెమెరాలు 24 గంట లపాటు నిరంతర పర్యవేక్షణ చేస్తూ నేర నియంత్రణలో పోలీసులకు మూడో కంటిగా సహకరిస్తాయని అన్నారు. కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలా పాలు గణనీయంగా తగ్గుతా యని, నేరస్థులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సులభతరం అ వుతుందని వివరించారు. ప్రజల భద్రత కోసం ప్రతి గ్రామం, కాలనీ, వ్యాపార సంస్థ లు తమ పరిధిలో సీసీటీవీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ పిలుపు నిచ్చారు. ప్రజలు ముందు కొచ్చి సహకరిస్తే నేరాలను పూర్తిగా నియంత్రించ డం సాధ్యమ వుతుందని ఆయన పేర్కొన్నా రు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ, యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సేవించడం, వినియోగించడం, వ్యాపారం, చేయడం తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను కాపా డుకోవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనా లు నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలని తెలిపారు. గ్రామాలలో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని స్వచ్ఛందం గా తీర్మానాలు చేస్తూ, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఇన్స్పెక్టర్ బండారి రా జు, ఇచ్చోడ సర్పంచ్ కోడప జల్లె జాకు, బోరిగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, ఇచ్చోడ జిపి ఈ ఓ సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, అందుబాటులో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ షెడ్యూల్ ప్రకటన



**ఖానాపూర్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండే విధంగా నియోజకవర్గంలో గల క్యాంపు కార్యాలయాల వారిగా వారాలు సమయాలను సూచించారు నియోజకవర్గం రెండు క్యాంపు కార్యాలయలు అయిన ఖానాపూర్ ఉట్నూరు క్యాంపు కార్యాలయాలు ఆయా ప్రాంత ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉండే విధంగా ఉట్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమ, మంగళ బుధవారాలు, ప్రజల కోసం నేరుగా కలిసేందుకు ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు అదేవిధంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8మిది గంటల వరకు అందుబాటులో ఉంటామని తెలిపారుఅదేవిదంగా ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో సైతం గురు,శుక్ర,శనివారాలు ప్రజలకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు యధావిధిగా సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండి వివిధ సమస్యల పట్ల చర్చించి చర్యలు తీసుకునే విధంగా సమయాలను సూచిస్తున్నామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రకటనలో తెలిపారు ఈ అవకాశాన్ని ఉట్నూర్ఖా,ఖానాపూర్ ప్రాంత క్యాంపు కార్యాలయాల ప్రజలు వినియోగించుకోవాలని సందర్భంగా ప్రకటనలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు

## ఫెయిల్ అయిన మనస్థాం తో ఇంటర్ విద్యార్థిని సౌజన్య ఆత్మహత్య



**ఉట్నూర్,ఏప్రిల్ 12 ( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని దంతన్ పెల్లి గ్రామానికి చెందిన జిల్ల పెల్లి సౌజన్య (17) ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని ఆదివారం విడుదలైన ఇంటర్ పరీక్షల ఫలితాల్లో ఫెయిల్ అయిన మన స్థాపం తో ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె బంధువులు తెలిపారు. ఆమె ఉట్నూర్ లోని శ్రీ పూలాజి బాబా జూనియర్ కాలేజీలో చదువుకుంటుందని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయినందుకు మనస్థాపానికి గురై ఆత్మహత్య బంధువులు తెలిపారు. జరిగిన సంఘటనపై ఉట్నూర్ ఎస్సై విజయ్ కుమార్ ను అడుగగా జిల్లా పెల్లి సౌజన్య ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయినందుకు మనస్థాపానికి గెలిచింది ఆత్మహత్య చేసుకుందని మృతురాలు తల్లి బుచ్చవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉట్నూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**దిలావర్ పూర్ ,ఏప్రిల్ 12,( ప్రజాజ్యోతి )..**90 రోజుల యాక్షన్ ప్లాన్‌తో అద్భుత విజయాలు ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తాచాటారు. ఉన్నత మార్కులతో కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జనరల్ మరియు ఒకేషనల్ విభాగాల్లో మన కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ద్వితీయ సంవత్సరంలో 121 మంది విద్యార్థులకు గాను 113 మంది ఉత్తీర్ణత సాధించి 93 శాతం ఫలితాలు రాబట్టారని, అలాగే ప్రథమ సంవత్సరంలో 154 మందికి గాను 121 మంది ఉత్తీర్ణులై 79 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం కళాశాల మరింత మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు.ఈ విజయాల వెనుక అధ్యాపకుల కృషి ఎంతో ఉందని ప్రిన్సిపాల్ కొనియాడారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీ కృష్ణ ఆదిత్య రూపొందించిన '90 రోజుల యాక్షన్ ప్లాన్' ఈ అద్భుత ఫలితాలకు ఎంతగానో దోహదపడిందని పేర్కొన్నారు. ఈ ప్రణాళికను తూచా తప్పకుండా అమలు చేసి, విద్యార్థులను తీర్చిదిద్దడంలో అహర్నిశలు శ్రమించిన అధ్యాపక బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ప్రథమ సంవత్సరం ఎం పి సి ,జె. బాదల్ (415) ఎస్. స్ఫూర్తి (407) ,బై పి సి, జోహా (415), జె. శ్రీనివాస్ (398) , సిఇసి, ఎం. విగ్నేష్ (371), బి. వినయ్ (338) జె. రమ్యశ్రీ (464), జి. స్పందన (464) ద్వితీయ సంవత్సరం ఎం పి సి ,బి. నవీన్ (917) బై పి సి , పి. జ్ఞానేశ్వరి (859), సిఇసి, బి. విష్ణువర్ధన్ (739) వంశీ (904) ఉత్తమ మార్కులు సాధించిన వీరందరికీ అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్థాన

# నేడు (సోమవారం) రాష్ట్ర డి జిపి బి శివధర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటన

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** నేడు సోమవారం ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర డిజి పి శివధర్ రెడ్డి పర్యటించను న్నట్లు పోలీసు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9: 00 గంటలకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, "అరైవ్ అలైవ్" లో మై టాక్సీ ఇస్ సేఫ్ 500 ఆటో ల తో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 9:30 గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 400 సీసీటీవీ కెమెరాలు ప్రారంభోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

**ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో కార్యక్రమాలు**

ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష (అంతర్గత సమావేశం) అనంతరం గతంలో లొంగిపోయిన మావోయిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 10:30 గంటలకు స్కూ లు విద్యార్థులకు ఆపరేషన్ జ్వాలా, ఖాకీ కిడ్స్ ముగింపు కార్యక్రమం ఉంటుందని అనంతరం, హెల్మెట్ల పంపిణీ కార్య క్రమం ఉంటుందని అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యు లతో సమావేశం ఉంటుందని,11:00 గంటలకు జిల్లాలో మొట్టమొదటిసారిగా ఆర్టీసీ బస్సులలో "సురక్ష" పేరుతో ఏర్పాటు చేసిన సిసిటివి కెమె రాలను ప్రారంభోత్సవ కార్యక్ర మం ఉంటుందని తెలిపారు. 11:30 గంటలకు మైనర్ డ్రై వింగ్ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఉంటుందని, 12 గంటలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పార్క్ ప్రారంభోత్సవం, 12 :15 గంటలకు నూతనంగా నిర్మించబడిన ఆదిలాబాద్ ఇంటెలిజెన్స్ కార్యాలయం ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. అదిలాబాద్ రూరల్ మండలంలో చించుఘాట్ గ్రామం సందర్శన, 1 గంటకు చించుఘాట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ ప్రారంభోత్సవం అనంతరం జిల్లా వ్యాప్తంగా గల సార్మేడిలు, ఆ దివాసీల నాయకులతో ఆత్మీ య సమ్మేళన కార్యక్రమం, సమావేశం నిర్వ హిస్తారని పే ర్కొన్నారు. భోజన సమయం గుడి హత్నూర్ మండలంలో ఉంటుందని,2:30 గంటలకు గుడిహత్నూర్ మండలం ఎస్ క న్వెన్షన్ హాల్ వద్ద జిల్లా వ్యాప్తంగా నెల ట్రాఫిక్ నియమాలు పాటిస్తామనే తీర్మానాలు చేసిన సర్పంచులతో రోడ్ సేఫ్టీ క్లబ్ సభ్యులచే సమావేశం ఉంటుందని తెలిపారు.

**ఉట్నూరు మండలం**

సోమవారం సాయంత్రం 4 గం టలకు మారుమూల ఆదివాసి గ్రామం నర్సాపూర్ జె గ్రామ సందర్శన అనంతరం గ్రామ స్తుల నీటి అవసరాల కై ఏర్పా టు చేసిన నూతన ఆర్వో వా టర్ ప్లాంట్ ప్రారంభం, చుట్టు పక్కల గ్రామాల 1000 మంది ప్రజలకు వైద్య సేవలను అం దించేందుకు ఉచిత భారీ వై ద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5 గంటలకు ఉ ట్నూర్ పోలీస్ స్టేషన్ లో డ్రై వింగ్ లైసెన్స్ మేళా లో 200 డ్రైవింగ్ లైసెన్సులు అందజే త ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో రాష్ట్ర డిజిపి, మల్టీజోన్ 1 ఐజిపి, రాష్ట్ర పీ ఎల్ ఐజి, జిల్లా కలెక్టర్, జి ల్లా ఎస్పీ ఇతర ఉన్నత అధికా రులు హాజరవుతారని వివరిం చారు.

# సేవా తత్పరుడు ఈ తుకారాముడు








**పేదలంటే ఆయనకు పంచ ప్రాణం**
**రోగులంటే అక్కున చేర్చుకునే తత్వం**
**ఆయన సంపాదనలో సగం పేదలకే పంపిణీ**
**ఆపదలో ఆదుకునే తత్వం**
**పేదవాడే అయినా యువతకు ఆదర్శం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** 17వ శతాబ్దపు మహారాష్ట్రకు చెందిన గొప్ప విఠలేశ్వరుని భ క్తుడు సంత్ తుకారాం మహా రాజ్ (1608–1650) మహారాష్ట్రలోని దేహు గ్రామంలో జన్మించి న ఆయన అభంగులు (భక్తి గీతాలు) పాడ టం కీర్తనలు చేయడం లో ప్రసిద్ధి చెందా రు. అయితే నేడు ఈ 21 వి శతాబ్దంలో పేద ప్రజల ఆత్మీయుడు, సేవాతత్పరు దుబోయ తుకారం తనదైన రీతిలో ఆపన్నుల కు, ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ వారికి ధైర్యం నూరి పోస్తూ తనకు తోచిన సహాయ సహకా రాలు అందిస్తున్నారు. ఆ తు కారాం చూపించిన బాటను ఎంచుకొని సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. సిరి కొండ మండలంలోని రాంపూర్ గూడ గ్రామానికి చెందిన బోయర్ తుకారాం ఒక సామాన్య పేద కుటుంబంలో జన్మించి తన దైన శైలిలో పేదలకు సేవలు అందిస్తున్నా రు. ఎలాంటి ఆర్థిక ఆ ధారాలు లేనప్పటికీ ఇతరుల వద్ద పాలేరుగా పని చేస్తూనే ఆయ నకు వచ్చిన అంతో ఇంతో జీత భత్యం నుంచి సగం పేదలకు వెచ్చిస్తూ తన సేవ లు అందిస్తున్నారు. తుకారాం తల్లి లలిత, తండ్రి హరిదాసు లకు చిన్న కుమారుడు. ఇద్దరు కుమారులలో ఈ బోయర్ తుకారాం చిన్నవాడు. తుకారాం తల్లి దండ్రులు వ్యవ సాయ కూలీ పనులు చేస్తూ వీరిని పెంచి పెద్ద చేశారు. 32 సం వత్సరాల వయస్సు గల ఈ బోయర్ తుకారాం కేవలం 8 వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. తుకారాం కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అయినప్పటికీ ఆయన చేసేది చిన్న ఉద్యోగం అయినప్పటికీ తనకు వచ్చిన జీతంలో సగం పేదలకు వెచ్చిస్తూ తృప్తి చెం దుతున్నాడు. బోయర్ తుకారాం అందిస్తు న్న సేవలను పలువురు ప్రశం సిస్తున్నారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి ప్రజా సేవలో నిమగ్న మైన బోయర్ తుకారాం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. బోయర్ తుకారాం ను సేవా మార్గంలో ఆద ర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు. నేటి యువతకు బోయర్ తుకారం ఆదర్శంగా నిలుస్తున్నారు. పే దవాడికి ఏదైనా కష్టం వచ్చిందంటే తెలిసిన వెంటనే అక్క డికి వాలిపోయి తనకు తోచినంత సహాయంచే స్తూఉంటాడు. ఆర్థిక సహాయంతో పాటు వైద్య సేవలో సూచనలు సల హాలు తన దైన రీతిలో ఇస్తూ ముందుండి రోగికి, ఆప దలో ఉన్న వ్యక్తికి ధైర్యాన్ని నింపు తాడు. నేనున్నాను అంటూ అభయ హస్తము అంది స్తాడు. కూడు లేని వారికి ఆహార పదార్థాలు అంద జేస్తాడు. వైద్య సేవలు నిమిత్తం తనకు లభిం చే జీతం నుంచి సగం రోగుల కు వెచ్చిస్తూ తృప్తి చెందుతాడు. ఏమాత్రం ఆశించకుండా నిస్వార్థంగా తన సేవలను విస్తృతం చేస్తున్నాడు.

# మహాత్మ జ్యోతి బాపూలే సేవలు మరువ లేనివి

జిసిసి మెనేజర్ జాదవ్ రమేష్
జి పి సి ఎం ఎస్ సొసైటీలో ఘనంగా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



**ఇచ్చోడ, ఏప్రిల్ 12, (ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతి బాపూలే స మాజానికి చేసిన సేవలు మరువ లేని వని, గిరిజన సహ కార సంస్థ ఇచ్చోడ బ్రాంచి మే నేజర్ జాదవ్ రమేష్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక జి పి సి ఎం ఎస్ కా ర్యాలయంలో జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మే నేజర్ జాదవ్ రమేష్ మాట్లా డుతూ మహాత్మ జ్యోతి బాపూలే సమాజానికి చేసిన సేవలు మరువ లేనివని, సమాజంలో సాంఘిక అసమానతలకు తావు లేదని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను నెరవేర్చాలని, ఆయనను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆత్రం తిరుపతి, సిడాం ఆనందరావు, మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

## భైంసా రూరల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి మిస్సింగ్

**ముంబైలో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు**
**సమర్థవంతమైన పని తీరును అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 12 ,( ప్రజా జ్యోతి ).**వాలేగాం గ్రామానికి చెందిన కదం ఆనంద్ (40 సంవత్సరాలు) అనే వ్యక్తి మార్చి 15 న సాయంత్రం సుమారు 5గంటల సమయం లో తన ఇంటి నుండి చేనుకు వెళ్తానని భార్యకు చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ నేపథ్యంలో తేదీ 23 న అతని భార్య కదం నీలా బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. భైంసా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎస్ఐ సుప్రియ కేసు దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాల సహాయంతో కదం ఆనంద్ మహారాష్ట్ర రాష్ట్రంలోని ముంబై నగరంలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అతనిని సురక్షితంగా గుర్తించి ఈ రోజు భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జాన కి షర్మిల భైంసా రూరల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సుప్రియ, సిబ్బంది చురుకైన చర్యలను ప్రశంసిస్తూ, మిస్సింగ్ వ్యక్తిని సురక్షితంగా గుర్తించడం అభినంద నీయమని పేర్కొన్నా రు.ఇలాంటి సేవాభావంతో పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని పోలీసు సిబ్బందిని సూచించారు.

## చదువులో రాణించిన ఆడబిడ్డలు.. హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



**నెరడిగొండ, ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)**ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండ లంలోని కుమారి గ్రామానికి చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా ఒకే కుటుంబానికి చెందిన కవలలు అత్యుత్తమ మార్కులు సాధించి గ్రామానికి గర్వకా రణంగా నిలిచారు.

**ప్రథమ ర్యాంకులో కవలలు:** గ్రామానికి చెందిన ఆదేపు రాజేందర్ – శిరీష దంపతుల కవల కుమార్తెలు కీర్తన, స్ఫూర్తి తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకు న్నారు. ఆదేపు కీర్తన ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ )లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా రెండో అమ్మాయి ఆదేపు స్ఫూర్తి ఇంటర్ ప్రథమ సంవత్సరం ( ఎంపీసీ )లో 470 మార్కులకు గాను 450 మార్కులుసాధించి ఉత్తీర్ణత పొందింది. కుమారి గ్రామానికే చెందిన వొర్స రాజు యాదవ్ – సునీత దంప తుల కుమార్తె చైత్ర యాదవ్ నిజామాబాద్‌లోని ఎస్.ఆర్. కాలేజీ లో చదువుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచారు. అలాగే ఏలేటి దేవేందర్ రెడ్డి – లావణ్య దంపతుల కుమార్తె వైష్ణవి బోథ్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 857 మార్కులుసాధించి రెండో శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.ఆడపిల్లలు చదువులో రాణించి మంచి ర్యాంకులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కీర్తన, స్ఫూర్తి, చైత్ర యాదవ్, వైష్ణవిలను ప్రత్యేకంగా అభినందిస్తూ వారి భవిష్యత్తు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షించారు.